TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 289 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.15.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు అధికారులు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్ ఆదేశించారు. బుధవారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి జయేశ్‌రంజన్, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి ఇలం బర్తీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. పశువుల అక్రమ రవాణా, అక్రమ వధలు జరగకుండా అన్ని ప్రాంతాల్లో పోలీసులు గట్టి నిఘా వేసి ఉంచాలనీ, నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా గోవధ నిషేధ చట్టం, గో అక్రమ రవాణా మొదలైన చట్టాలను అమలు జరపాలని ఆయన తెలిపారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్నాటక సరిహద్దులలో 52 చెక్‌పోస్ట్‌లను కూడా ఏర్పాటు చేసి పశువుల అక్రమ రవాణాను నిరోధించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పశువుల రవాణా సాగుతున్న సమయంలో వాటికి సంబంధిత శాఖల నుంచి చట్టపరమైన అనుమతులు ఉన్నాయా, లేదా పరిశీలించుకోవాలని ఆయన తెలిపారు. ఎక్కువగా రవాణా జరుగుతున్న చోట చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసి, అక్రమ రవాణాదారుల భరతం పట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. పశువుల అక్రమ రవాణా జరుగుతుంటే, వాటిని అడ్డుకునే ప్రయత్నాన్ని ఇటు గోరక్ష?కులు చేయొద్దనీ, ఆ సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందజేయాలనీ, వారే చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. కొన్ని అవాంఛనీయ శక్తులు ఈ పండుగను ఆసరగా చేసుకొని మత కలహాలను రెచ్చగొట్టే ప్రమాదముందనీ, వారిపై నిఘా వేసి తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీ కోరారు. ముఖ్యంగా ఇరు వర్గాలకు చెందిన పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి శాంతియుతంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ రవాణాదారుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆవులను ఉంచడానికి స్థలాలను ఎంచుకొని అక్కడ వాటికి అవసరమైన గ్రాసం, నీళ్లు వంటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి జయేశ్‌రంజన్ మాట్లాడుతూ.. పశువధశాలకు తరలించాల్సిన ఆవులకు సంబంధించి మునిసిపల్ శాఖ అధికారులు, సిబ్బంది తగిన ముద్రలతో చర్యలు తీసుకుంటున్నారనీ, ముద్రలు లేని పశువులను తరలించకుండా పోలీసులకు అవసరమైన సహకారాన్ని అందిస్తారని చెప్పారు. పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి ఇలం బర్తి మాట్లాడుతూ.. అవసరమైన ప్రాంతాల్లో పశు వైద్యులు క్యాంపులు వేసుకొని తగిన వైద్య సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాంతి భద్రతల విభాగం డీజీపీ మహేశ్ భగవత్‌తో పాటు నగర పోలీసు కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ ముందస్తు బెయిల్..వారం రోజులకు వాయిదా



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై హైదరాబాద్‌లోని పేట్ బషీర్‌బాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం భగీరథ్ హైకోర్టును ఆశ్రయించాడు. గురువారం (మే 14) హైకోర్టులో ఈ పిటిషన్‌పై విచారణ జరగగా.. భగీరథ్ తరుఫున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనాలు విన్న న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని పేర్కొంది. బాధితురాలు పుట్టిన రోజు డేట్స్‌పై, గతంలో రాష్ డ్రైవింగ్ కేసులో అమ్మాయి మేజర్ అని పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్ షీట్ పట్ల పోలీసులు విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించింది. వీటి ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. అయితే, ముందస్తు బెయిల్ వచ్చే వరకు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని భగీరథ్ తరుపు లాయర్ కోరగా.. మధ్యంతర బెయిల్‌పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

## ప్రజల నడ్డి విరుస్తున్న ప్రధాని మోడీ...




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రధాని మోడీ అన్ని విషయాల్లోనూ ప్రజల నడ్డి విరుస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర విమర్శించారు. ఇటీవల పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన సభలో ఆయన ప్రజలనుద్దేశించి చేసిన సూచనలు ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ... కేంద్రంలోని మోడీ సర్కారు బంగారంపై 10 శాతం సుంకాలను విధించిందని గుర్తు చేశారు.

అదే విధంగా వెండిపై 5 శాతం సుంకం విధించారని పేర్కొన్నారు. వంట నూనెలు తక్కువగా వాడుకోవాలని చెప్పిన ప్రధాని.. సగటు పౌరుల వంటిట్లో మంట పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించుకోవాలంటూ ప్రజలకు చెప్పటం కాదు.. ముందు వాటి ధరలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కానీ ప్రధాని వ్యవహారశైలి చూస్తుంటే ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగటం ఖాయంగా కనబడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలున్నప్పుడు ఒక మాట.. ఎన్నికల తర్వాత మరో మాట చెప్పటం మోడీకి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీజేపీ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకే అనుకూలంగా ఉంటాయని చెప్పారు. ఈ విషయాలన్నింటనీ గమనించి, సరైన సమయంలో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని రవిచంద్ర ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## బండి సంజయ్ కుమారుడి పైలుక్ ఔట్ నోటీసులు జారీ చేయాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేసి విదేశాలకు పారిపోకుండా చర్యలు చేపట్టాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమెమాట్లాడారు. బండి భగీరథ్ పై గంభీరమైన ఆరోపణలు వచ్చినప్పటికీ బండి సంజయ్ ప్రధానితో వేదిక పంచుకోవటం శోచనీయమని అన్నారు. బడాబాబుల పిల్లలు ఏం చేసిన సరే పోలీసులు చర్యలు తీసుకోరన్న అభిప్రాయం ప్రధాని సభతో ప్రజల్లోకి వెళ్లిందన్నారు. నిందితులను దేశం దాటించే అలవాటు బీజేపీకి ఉందని గుర్తు చేశారు. ప్రజ్వల్ రేవణ్ణ కేసులో అది నిరూపితమైందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా బాధిత అమ్మాయి ఫోటోలు బయటకు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల ఫోటోలు బయటకు వస్తే వారు జీవితం నష్టపోయే ప్రమాదం ఉంటుం దన్నారు. ఫోటోలు పోస్ట్ చేసిన సోషల్ మీడియా ఎకౌంట్లను గుర్తించి వారిని అరెస్ట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. రాజకీయాల్లో లేని బండి సంజయ్ కుమారుడి విషయంలో రాజకీయాలను చేయటం తనకు ఇష్టం లేదని బాధితురాలికి న్యాయం జరగాలన్నదే తన అభిమతమన్నారు.




రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదాపై మాట్లాడలేదనీ, హోదా విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదనీ, బీఆర్ఎస్ ప్రశ్నించలేదని విమర్శించారు. తెలంగాణకు పొదుపు సూత్రాలు చెప్పిన పీఎం ఆంధ్రాకు పైసలు ఇచ్చి వెళ్లిపోయారని మండిపడ్డారు. మహిళా బిల్లు, జన గణనలో కుల గణన గురించి ఒక్క మాట మాట్లాడలేదనీ, 16 రాష్ట్రాల్లో ప్రాజెక్ట్ లకు జాతీయ హోదా ఇచ్చి తెలంగాణకు ఎందుకు ఇవ్వరంటూ ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి కి జాతీయ హోదా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. దీనిపై తాము పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. అదే విధంగా బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లులకు ఆమోదం తెలుపాలని మరోసారి డిమాండ్ చేశారు. జనగణ నలో కుల గణన కాలంతో పాటు సబ్ క్యాస్ట్, ప్రజల సామాజిక స్థితిగతులు తెలుసుకునేలా వివరాలు పొందుపర్చాలని కేంద్రాన్ని కవిత కోరారు. మహిళ బిల్లులో ఓబీసీ మహిళల సబ్ కోటా ఉండాల్సిందేన్నారు.

పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ కవిత మండ పడ్డారు. నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి కి జాతీయ హోదా కోసం ప్రధాని మోడీకి లేఖ రాయాలని రేవంత్ ను కోరారు. ఇప్పటి వరకు కూడా పాల మూరు -- రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో ఒక్క రివ్యూ కూడా చేయలేదని కవిత విమర్శించారు. పోలవరం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడిని చూసైన నేర్చుకోవాలని రేవంత్ కు సూచించారు. పాలమూరు -రంగారెడ్డి లాంటి పరిస్థితే ఉన్న అప్పర్ భద్రకు కూడా జాతీయ హోదా ఇచ్చారని కవిత గుర్తు చేశారు.

గోదావరి నీటి వాటాలో పావు శాతం, కృష్ణాలో అర శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగంలోకి తేవడం లేదని కవిత విమర్శించారు. ఆంధ్రాలో మాత్రం వాళ్ల వాటాకు మించి నీళ్లు వాడుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు కాగా ఇప్పుడు కాంగ్రెస్ కూడా పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేస్తుందని కానీ నీళ్లు మాత్రం వాడుకునే వ్యవస్థను ఏర్పాటు చేయలేకపోయారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక తెలంగాణ లో సాగు యోగ్యమైన ప్రతి గుంటకు నీళ్లు ఇస్తామని కవిత చెప్పారు. ఇందుకోసం వాటర్ కమిషన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి మూడు వేల ఎకరాలకు ఒక లష్కర్ ను నియమిస్తామని చెప్పారు. తెలంగాణలో ఉన్న అన్ని నదులపై వందేళ్లు పటిష్టంగా ఉండేలా గేట్లతో కూడిన చెక్ డ్యామ్ లు కడుతామన్నారు.

ఈ నెల 20 నుంచి చేపట్టబోయే జెండా పండుగ పార్టీ నిర్మాణానికి పునాది అని కవిత అన్నారు. పలు నియోజకవర్గాల్లో జెండా పండుగకు తాను హాజరవుతానని చెప్పారు. జెండా పండుగ నిర్వహణ ఆధారంగా పదవులు ఇస్తామని చెప్పారు. బీసీలకు చట్టసభలు, విద్య, ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతామని చెప్పారు. అన్ని రాష్ట్రాలు తిరిగి ఈ అంశంపై తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. పది రూపాయల డైపర్ కూడా లీక్ కావటం లేదని, అలాంటి నీట్ పేపర్ ఎలా లీక్ అవుతుందని ప్రశ్నించారు.

రైల్వే కోర్టుకు హాజరైన కల్వకుంట్ల కవిత

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో రైల్ రోకో చేసిన కేసులో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత బుధవారం రైల్వే కోర్టుకు హాజరయ్యారు. నాంపల్లిలోని మనోరంజన్ కాంప్లెక్స్ లో గల సికింద్రాబాద్ సెకండ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్ సమన్లు జారీ చేయడంతో వ్యక్తిగతంగా హాజరయ్యారు. కేసు తదుపరి విచారణ జూలై 17న నిర్వహిస్తామని మేజిస్ట్రేట్ ప్రకటించారు. విచారణ అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు.

## నీట్ లీకేజీ మోడీ అసమర్థ పాలనే




ముషీరాబాద్ :అమృత్ తెలంగాణ: నీట్-2026 ప్రశ్నాపత్రం లీకేజీ అక్రమాలు వెలుగులోకి రావడం కేంద్ర ప్రభుత్వ ఘోర వైఫల్యమ ఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి ఎండీ అతిక్ అహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు తీవ్రంగా విమర్శించారు. నీట్‌ను పారదర్శకంగా ర్వహించడంలో విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వద్ద వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఉరి వేసుకుని నిరసన తెలిపారు. అనంతరం జాతీయ సహాయ కార్యదర్శి మాట్లాడుతూ నీట్-2026 పరీక్ష రద్దుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నా యని, విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షను ఎటువంటి అదనపు ఫీజులు లేకుండానే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరిపి పారదర్శకంగా మళ్లీ నిర్వహించాలని కోరారు. లీకేజీకి కారణమైన అధికారులు, మధ్యవర్తులు, కోచింగ్ మాఫియాను వెంటనే అరెస్ట్ చేయాలని, నష్టపోయిన విద్యార్థులకు మానసిక, ఆర్థిక పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు తమ స్వంత ప్రవేశ పరీక్షలు నిర్వహించుకునే హక్కును కల్పించాలని, విద్యను కార్పొరేట్ వ్యాపారంగా మార్చే విధానాలను ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. దేశ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, భారీ అక్రమాలు వెలుగులోకి రావడం మోడీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నేడు అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో జరిగిన పేపర్ లీక్ ఘటనపై అప్పట్లో కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే నేడు ఇంత పెద్ద కుంభకోణం పునరావృతమైందని, పరీక్షా వ్యవస్థను కేంద్రం కోచింగ్ మాఫియాకు, కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టిందని తెలిపారు. ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని లేదా పూర్తిగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఎం. మమత, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. కిరణ్, కె. అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్, రమ్య, జూనుగరి రమేష్, హైదరాబాద్ నాయకులు నాగేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాప్యం చేయవద్దు : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





## ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా మే 14 అమృత్ తెలంగాణ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలస్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, మండలాల వారిగా అనుమతులు లభించిన ఇండ్లు, ప్రారంభించిన నిర్మాణాలు, అటవీ నిబంధనల వల్ల ఆగిన ఇండ్లు, తదితర అంశాలు సమీక్షించారు. తమ పరిధిలో ఉన్న అటవీ అంశాల పరిష్కారానికి అటవీ అధికారులు కృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి దరఖాస్తులు పరిశీలించి, అర్హత ఉన్న దరఖాస్తులను పై దశకు పంపించాలని అన్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురవుతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి, ఇండ్ల నిర్మాణాలు వెంట వెంటనే పూర్తి చేసేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఖానాపూర్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి రేవంత్ చంద్ర, హౌసింగ్, ఫారెస్ట్ అధికారులు, ఎంపీడీవో లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇండ్లు

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముథోల్ మండల అధ్యక్షుడు. రావుల గంగారెడ్డి



ముథోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి చేతుల మీదుగా రెబ్బెన కట్టేసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన దృశ్యం

నిర్మల్ జిల్లా మే 14 అమృత్ తెలంగాణ ముద్గల్ గ్రామంలో ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి చేతుల మీదుగా సునీత రాహుల్, నూతనంగా నిర్మించుకున్న ఇంద్రమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రెబ్బెన కట్ చేసి ఇందిరమ్మ నూతన ఇంట్లోకి గృహప్రవేశం చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇందిరమ్మ కమిటీ నెంబర్లు ఇతరులు పాల్గొన్నారు

# పిట్టబొంగరం గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటన : అభివృద్ధి పనుల వేగవంతానికి ఆదేశం





అమృత్ తెలంగాణ వుడ్నూర్ న్యూస్ ఇంద్రవెల్లి మండలం పిట్టబొంగరం గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించారు. మందుల నిల్వలు, సిబ్బంది హాజరును పరిశీలించిన కలెక్టర్, గిరిజన ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ పంచాయతీ భవన పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామ పరిపాలన సౌలభ్యం కోసం చేపట్టిన ఈ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, లబ్ధిదారులతో మాట్లాడుతూ, ఇండ్ల నిర్మాణం, ప్రేమెంట్ దశ, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు నిర్మించుకుంటున్న పేదలకు ప్రభుత్వం నుండి అందాల్సిన బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లించేలా చూడాలని అధికారులకు సూచించారు. తాగునీటి సమస్యలపై అధికారులతో అడిగి తెలుసుకొని,. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. .

ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ వసంతరావు, ఎమ్మార్వో ప్రవీణ్, సర్పంచ్ మాధవి ఇంద్రదేవ్, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,

# ఆదిలాబాద్ విద్యార్థులకు వరం : కలెక్టర్ రాజర్షి షా చొరవతో విద్యా సంస్థల మధ్య కీలక ఒప్పందం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, విద్యార్థులను వృత్తిపరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక కీలక అడుగు వేశారు. ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల, రిమ్స్ నర్సింగ్ కళాశాల మధ్య విద్యా ఒప్పందం కుదిరేలా చేసి, జిల్లాలోని బి.ఎస్.సి హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ (AEDP) విద్యార్థులకు మెరుగైన శిక్షణా మార్గాలను సుగమం చేశారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంగీత కలెక్టర్ ను కలిసి ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడం కోసమే ఈ విద్యా సహకారాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రిమ్స్ నర్సింగ్ కళాశాలలోని అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో శిక్షణ పొందడం వల్ల విద్యార్థులకు వైద్య రంగంపై పూర్తిస్థాయి పట్టు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, సైన్స్ కళాశాల విద్యార్థులు రిమ్స్ నర్సింగ్ కళాశాలలోని అత్యాధునిక వనరులను, నిపుణులైన ఫ్యాకల్టీ సేవలను వినియోగించుకోవచ్చని, దీనివల్ల విద్యార్థులలో వృత్తిపరమైన నైపుణ్యాలు పెరగడమే కాకుండా, భవిష్యత్తులో హెల్త్‌కేర్ రంగంలో వారు మెరుగైన ఉపాధి అవకాశాలను పొందడానికి అవకాశం ఉంటుందన్నారు.

# ఇంద్రవెల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా విద్యా వారోత్సవాలు : హాజరైన కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచి బలోపేతం చేయడమే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని పిఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచి వాటిని బలోపేతం చేయడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత ఏడాది పదవ తరగతి ఫలితాల్లో ఇంద్రవెల్లి పాఠశాల విద్యార్థులు చూపిన ప్రతిభపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 271 మంది విద్యార్థులకు గాను 270 మంది ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమని, ఈ అద్భుత ఘనత సాధించిన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం ఉన్న 64 శాతం హాజరును ఈ విద్యా సంవత్సరం మొదటి వారం నుంచే కనీసం 75 శాతానికి పెంచాలని ఉపాధ్యాయులను, స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు. ఎండలు, వర్షాలు వంటి కారణాలతో విద్యార్థులు బడికి దూరం కాకూడదని, ప్రతి రోజూ విద్యార్థులు బడికి వచ్చేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే ఉపాధ్యాయులు స్వయంగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి తల్లిదండ్రులను ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆంగ్ల భాషా ప్రావీణ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

ఇంద్రవెల్లి పాఠశాల ఇంగ్లీష్ మీడియం కావడంతో, విద్యార్థులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని, నిత్యం ఆంగ్ల వార్తాపత్రికలు చదివే అలవాటు చేసుకోవాలని హితవు పలికారు. సరైన చదువు ఉంటేనే విద్యార్థులు సివిల్ సర్వీసెస్, గ్రూప్స్ వంటి ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించగలరని వివరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించి, వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎంపిడిఓ జీవన్, ఎమ్మార్వో ప్రవీణ్, సర్పంచ్ రాథోడ్ మోహన్ సింగ్, మార్కెట్ చైర్మన్ ఉత్తమ్, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ మే 14, 2026: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ –ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు అన్నారు. గురువారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ– ఉట్నూర్ పరిధిలోని ఆదిలాబాద్ రూరల్ మండలం బుర్కి, మాంగ్లి గ్రామాలను సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమ, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలలో విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తూ గిరిజన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడంతో పాటు, మారుమూల ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గిరిజనులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన గిరిజనులకు ప్రధానమంత్రి జన్ మన్, జుగా పథకాలను అమలు చేయడంతో పాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గిరిజన గ్రామాలలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గ్రామాలలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువలు శుభ్రంగా ఉండేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్న రైతులు ఆందోళన చెందవద్దు,ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

## అకాల వర్షం నేపథ్యంలో మార్కెట్ యార్డులో కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించిన:మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి




మీడియా తో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



రైతులతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: జొన్నల కొనుగోళ్ల విషయంలో రైతులు సమన్వయం పాటించాలని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షం నేపథ్యంలో గురువారం ఆయన ఆదిలాబాద్ మార్కెట్ యార్డును సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జొన్నలు, మక్కజొన్నల కొనుగోలు ప్రక్రియతో పాటు గోదాములలో నిల్వల విధానాన్ని స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..అకాల వర్షం కారణంగా మార్కెట్ యార్డుకు రైతులు తీసుకువచ్చిన జొన్నలకు పెద్దగా నష్టం జరగలేదని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి రైతు పండించిన జొన్నలను 100 శాతం కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. గతంలో ఇతర పంటల కొనుగోళ్ల సమయంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని భరోసా ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్ల వ్యవహారాన్ని జిల్లా కలెక్టర్‌తో కలిసి తాము ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు తమ పంటను మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు సంబంధిత ఏఈఓ వద్ద టోకెన్ తీసుకోవాలని సూచించారు. టోకెన్‌లో పేర్కొన్న తేదీ ప్రకారమే మార్కెట్ యార్డుకు రావాలని, తద్వారా కాంటా మరియు అన్‌లోడింగ్ ప్రక్రియ సజావుగా సాగుతుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి కేంద్రానికి సీనియర్ అధికారులను నోడల్ ఆఫీసర్లుగా జిల్లా కలెక్టర్ నియమించారని వెల్లడించారు. రైతుల సౌకర్యార్థం కజ్జర్ల గ్రామంలో రామాలయం ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నుంచి కొత్త కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మార్కెట్ యార్డుకు జొన్నలను తీసుకువచ్చి అధికారులకు సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# నిర్మల్ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా



నిర్మల్ జిల్లా మే 14 అమృత్ తెలంగాణ నిర్మల్ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, నిర్మల్ మునిసిపాలిటీకి సంబంధించి పలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో ప్రతిరోజు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వాన కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. త్రాగునీరు నిల్వ ఉంచే నీటి ట్యాంకులను శుభ్రపరచాలని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా త్రాగునీరు అందించాలని వివరించారు. పట్టణంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని తెలిపారు. పెండింగ్ పన్నుల వసూలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పట్టణ ఆదాయం పెంపుపై దృష్టి పెట్టాలని చెప్పారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలిగితే వెంటనే స్పందించి, ఆ సమస్యలు తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు , నిషేధిత గడ్డి మందు పై ప్రతిష్టమైన చర్యలు

## బక్రీద్ సందర్భంగా చెక్పోస్ట్లో అప్రమత్తంగా ఉండాలి.
## గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి.
## వర్టికల్స్ విధానం ప్రకారం అమలు చేయాలని సూచించారు
## జిల్లా వ్యాప్తంగా సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలి.
## రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ పై నిఘ కొనసాగించాలి.
## కేసుల దర్యాప్తు, పురోగతి, విచారణ, శిక్షణ శాతం పై సమగ్ర సమీక్ష
## నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహణ : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సమావేశానికి హాజరైన పోలీస్ శాఖ అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గురువారం స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ సిబ్బంది అందరితో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టి, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న ప్రతి ఒక్క కేసు పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు, కేసుల నందు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు న్యాయం చేసే విధంగా దర్యాప్తును కొనసాగించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న 7 వర్టికల్స్ బయల్ హండ్రెడ్, ఇన్వెస్టిగేషన్, కోర్ట్, సెక్షన్ ఇంచార్జ్, రికార్డ్స్, క్యూఆర్ కోడ్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందుల విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని, రైతులను మోసం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది పనితీరు మెరుగుపడేలా ఎస్హెచ్ఓలు పర్యవేక్షణ పెంచాలని, ప్రతి ఒక్కరికీ సమాన విధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే రాత్రి సమయాల్లో గస్తీ మరింత బలోపేతం చేసి, అసాంఘిక కార్యకలాపాలు, గ్యాంబ్లింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలను, నేరాలను, ఆర్థిక నేరాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో సిసిటిఎన్ఎస్, సిడిఓ, డయల్-100, బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్, రికార్డులు పెండింగ్స్ లేకుండా సమయానుకూలంగా నవీకరించాలన్నారు. నేరస్తుల ఫింగర్ ప్రింట్లను సేకరించి ఆన్లైన్లో నమోదు చేయడం ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో సిసిటివి కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలను ప్రోత్సహిస్తూ, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి. సురేందర్ రావు ఓఎస్డీ, ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్, శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్. జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్ మరియు సిఐలు, ఆర్ ఐ లు, ఎస్ఐలు, డి సి ఆర్ బి, ఎస్ఐబి, ఐటి కోర్, పోలీసు కార్యాలయ సిబ్బంది, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సమత సుదర్శన్ కు ఘన సన్మానం



సమత సుదర్శన్ ను తన సొంత గ్రామమైన గొల్లమండ లో ఘనంగా సన్మానిస్తున్న గ్రామస్తులు

నిర్మల్ జిల్లా మే 14 అమృత్ తెలంగాణ సమత సుదర్శన్, ఎస్సీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ అబ్జర్వర్ గా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నియమించిన తర్వాత మొట్టమొదటిసారిగా నర్సాపూర్ జి మండల కేంద్రానికి తన సొంత గ్రామం గొల్లమాడ కు రావడం జరిగింది ఈ సందర్భంగా సమత ఫౌండేషన్ సభ్యులు అలాగే యువజన సంఘం యువకులు గ్రామ పెద్దలు కలిసి సమత సుదర్శన్, ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సమత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సమత ఫౌండేషన్ ద్వారా సమాజంలో చాలామంది పేదలకు ఆర్థిక సహాయాలే కాకుండా వెనుకబడిన పేద కుటుంబాల పిల్లలని చదివించారని సమత సుదర్శన్ లాంటి వారిని కాంగ్రెస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అబ్జర్వర్ గా నియమించడం చాలా గొప్ప విషయమని ఈ రోజు సన్మానించడం సంతోషమనిపిస్తుందని సమత ఫౌండేషన్ సభ్యులు అంబేద్కర్ యువజన నీరటి శంకర్ సోన్న గంగాధర్, గైని సహదేవ్ చందాల శ్రీనివాస్, అంచేటి మల్లేష్, నాకిడి లక్ష్మయ్య, లక్ష్మణ్, సమత ఫౌండేషన్ సీఈఓ అనిల్ కుమార్, సభ్యులు సాజిత్, ముత్యం, బాబర్ ఖాన్, యూత్ సభ్యులు హరీష్, దినేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 1 కోటి 72 లక్షలతో కేజీబీవీ మరమ్మతులకు భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## కేజీబీవీలను అన్నీ రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత మాది - చదువుకొని ఉన్నత స్థాయిలకు చేరే బాధ్యత మీది

## వంటగదిని పరిశీలించి విద్యార్థినిలతో భోజనం చేసి




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు సిరికొండ మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి రూ. 1 కోటి 72 లక్షలతో మరమ్మతుల కొరకు భూమి పూజ చేశారు. అదేవిధంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని, పిల్లలు మంచి బోధన పొంది ఉన్నత స్థాయిలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవి తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతన్ని సాధించిన విద్యార్థినిలకు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సమత సుదర్శన్ కు ఘన సన్మానం



సమత సుదర్శన్ ను తన సొంత గ్రామమైన గొల్లమండ లో ఘనంగా సన్మానిస్తున్న గ్రామస్తులు



నర్సాపూర్ జి మండల కేంద్రంలో సమత సుదర్శన్ ను ఘనంగా సన్మానిస్తున్న యువకులు గ్రామ పెద్దలు

నిర్మల్ జిల్లా మే 14 అమృత్ తెలంగాణ సమత సుదర్శన్, ఎస్సీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ అబ్జర్వర్ గా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నియమించిన తర్వాత మొట్టమొదటిసారిగా నర్సాపూర్ జి మండల కేంద్రానికి తన సొంత గ్రామం గొల్లమాడ కు రావడం జరిగింది ఈ సందర్భంగా సమత ఫౌండేషన్ సభ్యులు అలాగే యువజన సంఘం యువకులు గ్రామ పెద్దలు కలిసి సమత సుదర్శన్, ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సమత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సమత ఫౌండేషన్ ద్వారా సమాజంలో చాలామంది పేదలకు ఆర్థిక సహాయాలే కాకుండా వెనుకబడిన పేద కుటుంబాల పిల్లలని చదివించారని సమత సుదర్శన్ లాంటి వారిని కాంగ్రెస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అబ్జర్వర్ గా నియమించడం చాలా గొప్ప విషయమని ఈ రోజు సన్మానించడం సంతోషమనిపిస్తుందని సమత ఫౌండేషన్ సభ్యులు అంబేద్కర్ యువజన నీరటి శంకర్ సోన్న గంగాధర్, గైని సహదేవ్ చందాల శ్రీనివాస్, అంచేటి మల్లేష్, నాకిడి లక్ష్మయ్య, లక్ష్మణ్, సమత ఫౌండేషన్ సీఈఓ అనిల్ కుమార్, సభ్యులు సాజిత్, ముత్యం, బాబర్ ఖాన్, యూత్ సభ్యులు హరీష్, దినేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న పంట కాలానికి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




నిర్మల్ జిల్లా మే 14 అమృత్ తెలంగాణ రానున్న పంట కాలానికి సంబంధించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, వ్యవసాయ శాఖ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైతులకు అన్ని పంటలకు నాణ్యమైన విత్తనాలు అందించాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు విత్తన దుకాణాలు తనిఖీ చేస్తూ, విత్తనాల నాణ్యత పరిశీలించాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. రానున్న పంట సాగు కాలానికి సంబంధించి సరిపడు యూరియా రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు యూరియా అందివ్వాలన్నారు. యూరియా అందివ్వడంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వ్యవసాయేతర అవసరాలకు ఎరువులు మళ్లించకుండా చూడాలన్నారు. సహజ ఎరువులు వాడేలా రైతులకు అవగాహన కల్పించడం ద్వారా అధికారులు వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులతో నిర్మల్ జిల్లా ఎస్పీ అవగాహన కార్యక్రమం

## కడెం మండలం పెద్ద బెల్లాల్ గ్రామంలో మహిళల భద్రత, మాదక ద్రవ్యాలు,సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ఈరోజు నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మారుమూల గ్రామం అయిన పెద్ద బెల్లల్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ హాజరై పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, ముఖ్యంగా ప్రతి కుటుంబంలోని ఇంటి పెద్దలకు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, అలాగే మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల గురించి జిల్లా ఎస్పీ అవగాహన కల్పించారు. ఇంటి పెద్దలకు అవగాహన కల్పించడం ద్వారా వారు తమ పిల్లలకు సరైన మార్గదర్శనం చేసి, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా, మైనర్ వయస్సులో వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించేలా సూచనలు చేయగలరని జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్పై ప్రత్యేక అవగాహన కల్పిస్తూ, 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా గంజాయి, గుడుంబా, కల్తీ కల్లు వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యంతో పాటు కుటుంబాలను కూడా నాశనం చేస్తాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమ మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామానికి స్వయంగా వచ్చి తమతో మాట్లాడి అవగాహన కల్పించడం పట్ల మహిళలు, ఉపాధి హామీ కార్మికులు, సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అక్కడున్న మహిళలతో ఆప్యాయంగా ముచ్చటించి, వారు తెచ్చుకున్న సద్ది లో ఏమున్నాయి అని ఆప్యాయంగా అడిగి తెలుసు కున్నారు. అనంతరం మహిళలు జిల్లా ఎస్పీ తో కలిసి సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, డిఆర్డిఓ అధికారి విజయ లక్ష్మి, ఖానాపూర్ ఇన్స్పెక్టర్ అజయ్, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ, ఎస్ఐ లు, షి టీమ్ బృందం, గ్రామస్థులు, ప్రజలు, మహిళలు, 400 మంది ఉపాధి హామీ పథకం కార్మికులు పాల్గొన్నారు.

# మనస్థాపనతో వ్యక్తి ఆత్మహత్య : ఎస్సారెస్పీ వరదకెనాల్ లో దూకి ఆత్మహత్య చేసుకున్న లక్ష్మి



మృతురాలి లక్ష్మి ఫైల్ ఫోటో

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 14 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మేడిపల్లి గ్రామానికి చెందినమృతురాలు గుండెల లక్ష్మి భర్త రాజన్న,59 సం.లు, కులం:యాదవ్, మేడిపల్లి అనునామీకు ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు సంతానంగా కలరు, నిన్నటి రోజున తేదీ 13 5 2026 రోజున మధ్యాహ్నం సమయంలో మృతురాలికి మరియు ఆమె భర్త అయిన రాజన్న అను వారిద్దరికీ నువ్వులు ఇంటి బయట ఆరబెట్టుట విషయంలో చిన్న గొడవ జరగగా అట్టి గొడవకి మనస్థాపం చెందిన మృతురాలు గుండెల లక్ష్మి అనునామె ఇంట్లో నుంచి వెళ్లి కనిపించకపోగా ఆమె గురించి వెతుకుతుండగా తేదీ 14 5 2026 రోజున ఉదయం 6 గంటల సమయంలో రాజేశ్వరరావుపేట గ్రామ శివారులోని ఎస్సారెస్పీ వరద కెనాల్ లో దూకి ఆత్మహత్య చేసుకుందని గుర్తించినారని, ఆమె మరణం పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని మృతురాలు చెల్లె అయిన ఆసరీ గౌరు భర్త చిన్న మల్లయ్య, 52సం.లు,యాదవ్, చింతల్ పేట్ అనునమే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 14, 2026: 2026-27 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ లోని బేగంపేటలో గల హైదరాబాద్ పబ్లిక్ పాఠశాలలో 1వ తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్ కులములకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు జిల్లా నివాసులై ఉండి జూన్ 1, 2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి ఉండాలని, జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా మీసేవ/ మున్సిపల్ కార్పొరేషన్/ తహసిల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, జనన తేదీ, నివాస ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేసి ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని, జూన్ 1వ తేదీన డ్రా పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ కార్యాలయంలో పనివేళలలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి



రాయికల్ అమృత్ తెలంగాణ మే 14: మండలం లింగపూర్ , చింతలూర్ , కొత్తపేట్ , మూటపల్లి గ్రామాలలో మొక్కజొన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ మంత్రి బీ.ర్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డిజీవన్ రెడ్డి అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎక్కడికి అక్కడ అలాగే ఉన్నాయి. కనీసం తూకం కూడా వేయడం లేదు. లారీలు రావడం లేదు అని అధికారులను నిలదీసారు. లారీ ట్రాన్స్ పోర్ట్ వారితో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో 40% కూడా ధాన్యం తూకం కాలేదు అని అన్నారు. లారీలతో పాటు అమాలి సమస్య ఉంది ధాన్యం తూకం లేక అమాలికి పని లేక వారు ఉ ండటం లేదు అన్నారు. అధికారులు ఈ రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపిస్తాం అని అన్నారు..

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 14, 2026: 2026-27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద 1, 5 తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. నాన్ రెసిడెన్షియల్ లో 1వ తరగతికి 91 సీట్లు, రెసిడెన్షియల్ లో 5వ తరగతికి 92 సీట్లు కేటాయించడం జరిగిందని, షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులు ఈ నెల 16వ తేదీ నుండి జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా తమ దరఖాస్తులను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని రూమ్ నం.3 లోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అందించాలని, దరఖాస్తు ఫారములు కార్యాలయ పని వేళలను పొందవచ్చని తెలిపారు.

కుటుంబంలో ఒక అభ్యర్థికి మాత్రమే పథకం వర్తిస్తుందని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు జనన ధ్రువీకరణ పత్రం (మున్సిపల్ కార్పొరేషన్/ మున్సిపల్ బోర్డ్/ మీ సేవ ద్వారా జారీ చేయుబడినది), 1వ తరగతి విద్యార్థులు జూన్ 1,హూహూ2020 నుండి మే 31, 2021 మధ్య, 5వ తరగతి విద్యార్థులు 4వ తరగతి బోనఫైడ్, రేషన్ కార్డు/ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను సమర్పించాలని, మీ సేవ ద్వారా జారీ చేయబడిన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, 3 పాస్పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు, పాఠశాల నుండి గత సంవత్సరం మార్కుల జాబితా నకలు ప్రతులు (5వ తరగతి వారికి), అన్ని నకలు ప్రతులపై గెజిటెడ్ అధికారి చే ధ్రువీకరణ సంతకం చేయించి సకాలంలో సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మెడికల్ క్యాంపును ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 14: పట్టణ 35వ వార్డులో జమాతే ఇస్లామి హింద్ వారి ఆధ్వర్యంలో ఫారన్ క్లినిక్ లో మెడికల్ క్యాంపును ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, టి పి సి సి సెక్రెటరీ బండ శంకర్, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ కౌన్సిలర్ లు అన్సారీ, ఆయుబ్ ఖాన్, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు షోయబ్ ఉల్ హాక్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అహమ్మద్, ఫారూఖ్,నవీద్, జహీర్ అహమ్మద్, నాహీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన పత్తి రెడ్డి



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ అదిలాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి నిర్మల్ జిల్లా మాజీ జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ని నిర్మల్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్మాస్ ఖాన్ ఇద్దరు కలిసి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అలాగే అనంతరం బోరంచ్ శ్రీకాంత్ రెడ్డి గారు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి కి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేశారు. పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మరియు అల్మాస్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉండి పార్టీకి కృషి చేశారు ఎనలేని సేవలు చేసినరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి అదిలాబాద్ మార్కెట్ పదవి వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# కళ్యాణ లక్ష్మీ-షాది ముబారక్ చెక్కుల పంపిణీ



కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మున్సిపల్ వైస్ చైర్మన్

నిర్మల్ జిల్లా మే 14 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్ భవన్ లో గురువారం కళ్యాణ లక్ష్మీ-షాది ముబారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ,

ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,తో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ,అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.




# ట్రెడిషనల్ గాళ్ ఐశ్వర్య లక్ష్మి నయా లుక్....



తెలుగు తమిళ మలయాళ పరిశ్రమల్లో వరుస చిత్రాల్లో నటిస్తోంది ఐశ్వర్య లక్ష్మి. నటిగా ఇప్పటికే తనదైన మార్క్ విలక్షణ నటనతో అలరించిన ఈ బ్యూటీ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. ఇటీవలే గ్రేట్ వెటరన్ డైరెక్టర్ మణిరత్నం తెరకెక్కించిన పొన్నియన్ సెల్వన్ -1 (పీఎస్ 1)లో అద్భుత పాత్రతో ఆకట్టుకుంది. కార్తీతో లక్ష్మి రొమాన్స్ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ భామ మమ్ముట్టి- దుల్కార్ సల్మాన్ లాంటి టాప్ స్టార్లు నటిస్తున్న మలయాళ చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు ఐశ్వర్య లక్ష్మి నటించిన తదుపరి చిత్రం కుమారి ఈ శుక్రవారం థియేటర్లలోకి విడుదలై ఆకట్టుకుంది. అలాగే ఐశ్వర్య లక్ష్మి- నవీన్ చంద్ర- కార్తీక్ సుబ్బరాజ్ -చారుకేష్ శేఖర్ వారి తెలుగు చిత్రం అమ్ము ఓ ప్రయోగం. ఇది గృహహింస బాధితురాలి వెతలపై సినిమా. అమెజాన్ ప్రైమ్ వీడియో మొదటి తెలుగు ఒరిజినల్ ఫీచర్ ఫిల్మ్ అయిన అమ్ము తో తెలుగులో అడుగు పెట్టింది. ఐశ్వర్య తన భర్త (నవీన్ చంద్ర) నుండి గృహహింసను ఎదుర్కొంటున్న మహిళగా నటించింది. ఒక పోలీసు నేరస్థుడు అయినప్పుడు అమ్ము ఎక్కడికి వెళుతుంది? అక్టోబర్ 19 నుంచి ఈ సిరీస్ ఓటీటీలో ప్రసారం అవుతోంది. దర్శకనిర్మాత కార్తీక్ సుబ్బరాజ్ ఈ క్రియేటివ్ స్టోరీతో నిర్మాతగా మారారు. ఈ చిత్రానికి అతని అసోసియేట్ చారుకేష్ శేఖర్ దర్శకత్వం వహించారు. ఇక సోషల్ మీడియాల్లోను ఐశ్వర్య లక్ష్మి జోరుగానే ఉంది. అయితే ఇక్కడ ఇతర నాయికలతో పోలిస్తే ఎంతో ట్రెడిషనల్ అవతార్ లతో ఆకట్టుకుంటోంది. తాజాగా ఐషూ ఎంచుకున్న వైట్ అండ్ వైట్ డ్రెస్ దానికి కాంబినేషన్ గా పచ్చలు పొదిగిన ముత్యాల హారంతో ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. నటనలో మేటి అని నిరూపిస్తున్న ఈ బ్యూటీ మునుముందు టాలీవుడ్ లో మరింతగా మెరుస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. లెటజ్ వెయిట్ అండ్ సీ..

# మందాకినీపై కేసు వేయాలట..




నటి డిమాండ్ ఆకర్షణీయమైన గాజు కళ్లు.. అద్భుత నటప్రతిభతో మాయాజాలం సృష్టించిన నాటిమేటి నటి మందాకిని. ఆకర్షణీయమైన గాజు కళ్లు.. అద్భుత నటప్రతిభతో మాయాజాలం సృష్టించిన నాటిమేటి నటి మందాకిని. 90లలో హిందీ చిత్రసీమతో పాటు తెలుగు, తమిళ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. సూపర్ స్టార్ కృష్ణ నటించిన చిత్రంలో మందాకిని నటన, గ్లామర్ షోని తెలుగు ప్రజలు అంత తేలిగ్గా మర్చిపోలేరు. గ్లామర్ ఎలివేషన్ కి హద్దులు నిర్దేశించిన రోజుల్లోనే మందాకిని అందాల ఆరబోతతో యువతరాన్ని వెర్రెత్తించింది. అయితే ఇప్పుడు ఈ నటిని అరెస్ట్ చేయాలని కోరుతోంది మోడ్రన్ డే నటి గెహనా వశిష్ఠ్. ఇటీవల ఓటీటీ షోలో అసభ్యత కారణంగా మహిళా కమీషన్ ఆగ్రహానికి గురైన తన టీమ్ కి మద్దతుగా నిలుస్తూ గెహనా వశిష్ఠ్ చేసిన కామెంట్లు ఇప్పుడు చర్చగా మారాయి. హౌస్ అరెస్ట్ షో అసభ్యత, అశ్లీల భంగిమల కారణంగా.. హెూస్ట్ అజాజ్ ఖాన్, ఉలు యాప్ సీఈవోలకు మహిళా కమీషన్ సమన్లు పంపడంతో ఇది చర్చగా మారింది. ఈ సందర్భంగా హౌస్ అరెస్ట్ నటి గెహనా వశిష్ఠ్ మాట్లాడుతూ... సినిమాల్లో రెచ్చిపోయి కనిపించే ప్రియాంక చోప్రా, రాధికా ఆప్టే, రణ్ వీర్ సింగ్ లపైనా కేసులు నమోదు చేయాలని, హద్దులు చెరిపేసిన శృంలిగార సన్నివేశాల్లో నటించిన నాటి మేటి నటి మందాకినిపైనా ఆరోపణలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. వారంతా గ్లామర్ షో చేసారు. కానీ వారిపై ఎందుకు మీరంతా ఆరోపించలేదు? అని కూడా నిలదీసారు గెహనా. లక్షలాది మంది ఫాలోవర్స్ ఉన్న వారిని కూడా సమానంగా ట్రీట్ చేయాలి కదా? అని అడిగారు. నీలిచిత్రాలు చూసేవారిపై ఎందుకు చర్యలు తీసుకోరు? డిజిటల్ రంగంలో సెన్సార్ షిప్ ఎందుకు లేదు? అని కూడా ప్రశ్నించారు. హౌస్ అరెస్ట్ ప్రచార వీడియోలో అసభ్యత కారణంగా ఈ వివాదం మొదలైంది. ఈ వివాదంపై నటి గెహనా వశిష్ఠ్ తనదైన శైలిలో స్పందించింది. మేటి కథానాయిక మందాకిని 1980లలో పాపులర్ నటి. దశాబ్దం పాటు అగ్ర కథానాయికగా కొనసాగింది. కానీ వ్యక్తిగత జీవితంలో గ్యాంగ్ స్టర్ దావూద్ ఇబ్రహీంతో ముడిపెడుతూ కథనాలు రావడంతో కెరీర్ నాశనం అయింది. 2006లో తన 82 వయసులో మందాకిని మరణించారు.

# మన సూపర్ హీరోల్ని చూసి విజిల్స్ వేస్తాను: నాగార్జున



ఒక వ్యక్తి తన పిడికిలిని పైకి ఎత్తితే 20 మంది పడిపోతారు.. అది అసాధారణంగా కనిపిస్తుంది! అని మీరు అనవచ్చు. ఈ సౌత్ సినిమాలన్నీ బాక్సాఫీస్ రికార్డులను సృష్టించాయి. నటీనటులు సాంకేతిక నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కింది. ఆసక్తికరంగా ఈ సినిమాలన్నీ మాతృభాషలో కంటే హిందీ బెల్ట్ లో భారీ వసూళ్లను సాధించాయి. తాజాగా వేవ్స్ 2025 సమ్మిట్ లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. తాను థియేటర్లలో ఇలాంటి సినిమాలు, పాత్రలను చూసేందుకు ఇష్టపడతానని అన్నారు. సినిమాలు రెండూ తెలుగులో కంటే ఉత్తరాదిలో ఎక్కువ డబ్బు సంపాదించాయి. పుష్ప లాంటి కథలను మనం ఇంతకు ముందు తెలుగులో చూశాము. కానీ పుష్ప సినిమాలో లార్జర్ దేన్ లైఫ్ హీరో కనిపించాడు. ఉత్తరాదిలో - బీహార్, యుపి, పంజాబ్ ప్రజలు పుష్పరాజ్ .. కెజిఎఫ్ రాకీభాయ్ .. బాహుబలి వంటి లార్జర్ దేన్ లైఫ్ హీరోలను చూడాలనుకున్నారు. భారతీయ ప్రజలు ఒత్తిళ్లను అధిగమించేందుకు సినిమా తెరలపై మాయాజాలాన్ని చూడాలనుకుంటున్నారు. లార్జర్ దేన్ లైఫ్ పాత్రలతో పాటు మంచి కథను జోడించి సినిమాలు తీస్తే బాక్సాఫీస్ వద్ద విజయాలు సాధించడం సాధ్యమేనని నాగ్ అన్నారు.

# రంగు రంగు రెక్కల సీతాకోక చిలుక..!



బాలీవుడ్ లో కొంతమంది భామలు రెగ్యులర్ గా వార్తల్లో ఉండాలని ఆరాటపడతారు. అలా ఉంటేనే అవకాశాలు వస్తాయన్న ఆలోచన కూడా ఉంటుంది. అందుకే ప్రతి విషయంలో తమ సందడి అందరికి తెలిసేలా చేస్తారు. స్టార్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారైతే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారు. మీడియా అటెన్షన్ మొత్తం వారి మీదే ఉండేలా చూసే బాలీవుడ్ స్టార్స్ లో శ్రీదేవి తనయ జాన్వి కపూర్ ఒకరు. వరుస సినిమాలతో సందడి చేస్తున్న అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లోనూ ఉంటుంది. రీసెంట్ గా మిలి సినిమా ప్రమోషన్స్ కోసం మరింతగా చురుగ్గా పాల్గొన్నది జాన్వి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కా జాన్వి సినిమా ప్రమోషన్స్ చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా నటించడమే కాదు ప్రమోషన్స్ లో కూడా తను పాల్గొంటూ సినిమాకు సపోర్ట్ గా నిలుస్తుని. మిలి సినిమా తండ్రి బోనీ కపూర్ నిర్మించడం వల్ల సినిమా మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించింది జాన్వి కపూర్. ఫ్రైడే రిలీజైన మిలి సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఆల్రెడీ మళయాళ వర్షన్ చూసిన ఆడియన్స్ కి ఈ సినిమా అంతగా ఎక్కకపోవచ్చు. సినిమా ప్రమోషన్స్ కోసమో లేక రెగ్యులర్ గానో కానీ లేటెస్ట్ గా తన లెహంగా కాస్ట్యూం తో ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది జాన్వి కపూర్.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com